ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల కేంద్రంలోని జమ్మా మసీదులో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ముస్లిము సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసంలో 30రోజులు దీక్ష ఉండి రంజాన్ జరుపుకుంటారని అల్లా దీవెనలు అందరిపై ఉండాలన్నారు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్, వైస్ఎంపీపీ శిరీష్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ దత్తరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఫిరోజ్ అహ్మద్, కృష్ణమూర్తి, మసీద్ ముత్తవలెను నూర్ అహ్మద్, సర్దార్ బలిసిపల్లి బాబు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలలో

రోజువారి పురోగతి ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ప్రక్రియను వేగవంతంగా చేయాలని, గహనిర్మాణాల పురోగతిలో రోజువారి ప్రగతి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రీసర్వే, స్పందన, జాతీయ రహదారులు, వ్యవసాయశాఖకు సంబంధించి చిరుధాన్యాల సాగు, పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇండ్ల పురోగతి జగనన్న లేఔట్లలో మౌలిక వసతుల కల్పన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వామిత్వ, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షి నిర్వహించారు. ఈసందర్భంగా చిత్తూరు జిల్లా సచివాలయం నుండి కలెక్టర్ సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో జగనన్న భూహక్కు భూరక్షలో భాగంగా మొదటి విడత రీసర్వే పూర్తయిన గ్రామాలలో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెండో విడత రీసర్వేలో గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వాల్యుయేషన్, భూహక్కు పత్రాలు అందజేయడం ప్రణాళికబద్ధంగా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, స్పందన కార్యక్రమంలో అందే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీదారులకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఈఅంశంపై ఉన్నతస్థాయిలో అధికారులు తరచూ సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో భూసేకరణ పెండింగ్‌లో ఉన్నట్లయితే పూర్తిచేయాలన్నారు. చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను కలెక్టరేట్‌లో జరిగే సమావేశాలలో వినియోగించాలని, తద్వారా పొదుపు మహిళల జీవనోపాదుల అభివద్ధి చెందడానికి దోహదపడుతుందని తెలిపారు. వైయస్సార్ యంత్ర సేవాపథకంలో భాగంగా సిహెచ్‌సి గ్రూపులకు సబ్సిడీపై అందించి ఆర్బికే స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. జగనన్న పాలవెల్లువ కింద రిజిస్టర్ అయిన రైతులకు ప్రాధాన్యతతో చేయూత పథకం కింద పాడి పశువుల మంజూరు కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జగనన్న కాలనీలలో మౌలిక వసతులైన నీటిసౌకర్యం, విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఇంకా ఇండ్లనిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారులకు అవసరమైన ఆర్థికసాయం స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందించాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన వారందరికీ జాబ్‌కార్డులు మంజూరు చేయాలని, వంద రోజులు పనిదినాలను కల్పించాలని, స్వామిత్వ కార్యక్రమంను వేగవంతం చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖల ద్వారా ప్రజలకు అందించే సేవలను విస్తతం చేయాలన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్సీ శంకర్ బాబు, వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు మురళీకష్ణ, మధుసూదన్‌రెడ్డి, డిపిఓ లక్ష్మీ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

శ్రీకాళహస్తిలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు అంగేరి పుల్లయ్య, వేదికపై సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, రామకృష్ణ

'మన్నవరం'పై జగన్ వైఖరేంటి..?

గుజరాత్‌కు తరలిపోతున్నా ఎందుకీ మౌనం

'ప్రచారభేరి' సభలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

'మన్నవరం గుజరాత్‌కు తరలిపోతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలి' అని సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ ప్రశ్నించారు. కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు మద్దతిస్తున్న రాష్ట్ర అధికార పార్టీ వైసీపీని, బిజెపిని వేర్వేరుగా చూడొద్దని ఉద్ఘాటించారు. 'నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం- దేశాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు చేపట్టిన ప్రచారభేరి బహిరంగ సభ గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగింది. ఈ బహిరంగ సభకు సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి తదనంతరం బహిరంగ సభనుద్దేశించి సంయుక్తంగా మాట్లాడారు. కార్పొరేట్లపై అదనపు పన్నులు వేయకుండా సామాన్య ప్రజలపై పన్నుల భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందనీ, వ్యవసాయం సంక్షోభంలోకి కూరుకుపోయిందనీ, ప్రజలు తీవ్ర కష్టాల్లో ఉన్నారని తెలిపారు. సామాన్యులకు ఈ దేశం నరకంలా ఉంటే, అంబానీ, ఆదానీలకు మాత్రం స్వర్గంలా ఉందంటూ ఎద్దేవా చేశారు. తిరుపతి వెంకన్న సాక్షిగా ఏపీకి ప్రత్యేక హెూదా, వెనకబడ్డ జిల్లాలకు స్పెషల్ ప్యాకేజీ హామీని మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. రాష్ట్రంలో వెనుక పడ్డ జిల్లాలైన చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అభివద్ధికి కేటాయిస్తామన్న నిధులు ఏమైపోయాయని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలూ అటకెక్కాయని అన్నారు. యువత ఉద్యోగాలు, ఉపాధి లేక హమాలీలుగా, వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారు. కేంద్రం నిరంకుశ విధానాలు, రాష్ట్రాల హక్కులు హరించేలా ఉన్న నేపథ్యంలో తెలంగాణ, తమిళనాడు కేరళ లాంటి ప్రభుత్వాలు మోడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నాయనీ, మరి అధికార వైసిపి ఎందుకు తోక ముడుస్తోందని ప్రశ్నించారు. మన రాష్ట్రానికి తలమానికమైన విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేస్తున్నారనీ, కడప స్టీల్ ఫ్యాక్టరీని అడ్డుకుంటున్నారనీ, రేణిగుంట ఎయిర్పోర్ట్ ను అమ్మకానికి పెట్టారని, మన్నవరం బెల్ ఫ్యాక్టరీని గుజరాత్ తరలిస్తున్నారని తెలిసినా జగన్ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాన్ని దీటుగా ప్రశ్నిస్తున్న, ఎదుర్కొంటున్న పార్టీలు కేవలం వామపక్షాలేననీ, ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ప్రజలు సిపిఎం, సిపిఐ వెంట నిలవాలని పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వి.నాగరాజు, పి.మురళి, నాయకులు రామానాయుడు, అంగేరి పుల్లయ్య, జయలక్ష్మి, జనార్ధన్, పెంచలయ్య, రాధాకష్ణ, నళిని, అజయ్, జనమాల గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య పనులు

క్లాప్ ఆటో నడిపిన కమిషనర్

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని, ప్రధాన రహదారుల శుభ్రత పనులు ఉదయం 6.30 గంటలకంతా పూర్తి చేయించాలని నగర్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ గురువారం ఉదయం నగరపాలక సంస్థ వాహనాల షెడ్డు, పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వాహనాల షెడ్డులో చెత్త తరలించే వాహనాల డ్రైవర్లతో మాట్లాడారు. నిర్దేశించిన రూట్‌మ్యాప్ ప్రకారం వాహనాలను నడపాలని, చెత్తను పూర్తిస్థాయిలో సేకరించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ క్లాప్ వాహనాన్ని స్వయంగా నడిపారు. అనంతరం కార్మికులతో మాట్లాడారు. ఉదయం హాజరు నమోదు తర్వాత ప్రధాన రోడ్ల స్వీపింగ్ ప్రక్రియ చేపట్టాలని, 6.30 నుంచి 7 గంటల లోపు పూర్తిచేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు. ప్రతిరోజు గ్యాంగ్‌వర్క్ నిర్వహించడం ద్వారా పారిశుధ్య పనులను మెరుగ్గా చేపట్టాలన్నారు. అనంతరం కమిషనర్ ఎన్టీఆర్ బస్టాండ్‌లోని మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించారు. పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలన్నారు.

మెరుగ్గా డంపింగ్ యార్డ్ నిర్వహణ

నగర పాలక సంస్థ డంపింగ్ యార్డ్‌ను మెరుగ్గా నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం డంపింగ్ యార్డ్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన వ్యర్థాల కుప్పలను తొలగించాలన్నారు. బయోమైనింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

నీడ లేక ఎండకు విద్యార్థుల ఇక్కట్లు

రోడ్డుపై ఎండలో బస్సు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: బెంగళూరు- చెన్నై నాలుగు లైన్ల జాతీయ రహదారిలో బంగారుపాళ్యం మండలం గుండ్లకట్ట మంచి గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మించకపోవడంతో విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగస్తులు ఎండలోనే బస్సు కోసం ఎదురుచూస్తున్నారు. వేసవికాలం రావడంతో పాఠశాల విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నారు. దీంతో పాఠశాల విద్యార్థులు వారివారి గ్రామాలకు వెళ్లేందుకు బస్సుకోసం జాతీయ రహదారిపై ఎండలోనే బస్సుల కోసం ఎదురుచూసే పరిస్థితి. నూతన రహదారుల నిర్మాణంలో భాగంగా జాతీయ రహదారులలో ఆయా గ్రామాల వద్ద బస్సుషెల్టర్‌ను నిర్మించాల్సి ఉంది. అయితే జాతీయ రహదారి నిర్మాణ గుత్తేదారులు జాతీయ రహదారికి ఇరువైపుల గల చెట్లను కొట్టి నిలవను నీడ లేకుండా చేశారు. గ్రామాల్లో కొన్నిచోట్ల బస్సుషెల్టర్ నిర్మించకపోవడంతో గ్రామప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం బస్సు కోసం వేచి ఉండే ప్రజలు, విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా రోడ్ల భవనాలశాఖ ఉన్నతస్థాయి అధికారులు స్పందించి గ్రామంలో నూతన బస్సుషెల్టర్‌ను ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతున్న రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని రాగిమానుపెంట పంచాయతీ బిఎల్ కండ్రిగ గ్రామంలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 13వ తారీఖున బిఎల్ కండ్రిగ గ్రామానికి చెందిన గోవిందప్ప నాయుడు కుమారుడు ప్రభాకర్ నాయుడు అధికంగా అప్పులు చేసి తిరిగి చెల్లించక పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేపట్టారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉపాధి పెంపుపై దృష్టి పెట్టండి : కలెక్టర్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో ఉపాధి అవకాశాల పెంపుపై అధికారులు దష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో డిఆర్‌డిఏ, జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ, నెహ్రూ యువ కేంద్రం, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ద్వారా ఉపాధికల్పనకు సంబంధించి తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిఐ, డిగ్రీ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి అవసరమైన నైపుణ్యాల పెంపు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటీ పార్లర్ కోర్సులు నిర్వహణతో ఉపాధి కల్పనకు కషి చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కొరకు సుశిక్షితులైన సిబ్బంది నిమిత్తం సంబంధిత పరిశ్రమ యజమానులతో సమన్వయం చేసుకొని వారికి అవసరమైన శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉపాధి కల్పించాలని తెలిపారు. డిఆర్‌డిఏ, జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా జిల్లాలో స్కిల్‌హబ్‌ల ఏర్పాటు, ఉపాధి అవకాశాల నిమిత్తం వివిధ కంపెనీలతో సమన్వయం చేసుకొని నిర్వహిస్తున్న జాబ్‌మేళాల నిర్వహణ, ఉపాధి సంబంధిత అంశాలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి తులసి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, జిల్లానైపుణ్య అభివద్ధి సంస్థ కోఆర్డినేటర్ గుణశేఖర్‌రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేశం కోసం మరోసారి పోరాటం చేద్దాం..!

సిపిఐ-సిపిఎం ప్రచారభేరి పిలుపు

ప్రజాశక్తి- పలమనేరు: సిపిఎం- సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారభేరి ఏడవ రోజు పలమనేరులో సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా అధ్యక్షతన బస్టాండ్ సమీపంలో సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ మాట్లాడుతూ మోడీని గద్దెదించండి.. దేశాన్ని రక్షించండి.. ప్రచారభేరి కార్యక్రమాన్ని కొనసాగుతున్నదని తెలిపారు. బిజెపి ప్రభుత్వం గత 9 సంవత్సరాల నుంచి ఒక పథకం ప్రకారం మతవిద్వేషాలు రెచ్చగొట్టడం, భారత రాజ్యాంగాన్ని లౌకికతత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం వంటి చేస్తున్నారని అన్నారు. మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిని నిర్బంధాలు, కేసులు నమోదు చేయడం నిర్బంధించడం చేస్తున్నారని ఆరోపించారు. దేశసంపదను ఆదానికి అమ్మేయడం, దేశాన్ని అప్పుల్లో ముంచారని అన్నారు. మోడీ అనుసరిస్తున్న నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజాపోరాటాలు చేస్తున్న సీపీఐ, సిపిఎం చేసే ఈకార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ తిరిగి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఓబులురాజు, భువనేశ్వరి, ఈశ్వర్, జయంతి, రాజా, సుబ్రహ్మణ్యం, లక్ష్మయ్య, సిపిఐ నాయకులు మంజునాథ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

30 నాటికి 100 శాతం పాల సేకరణ

డిఆర్‌డిఏ పీడీ తులసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, చిత్తూరు జిల్లాలో గురువారం పథక సంచాలకుల వారి ఆధ్వర్యంలో శ్రీజ సిబ్బంది, ఉమ్మడి చిత్తూరు జిల్లా డెయిరీ ఏపీఎంలతో 74 బిఎంసియులలో పాలసేకరణ, నాణ్యత, ఇతర నిర్వహణ గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీడీ తులసి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నాటికి అన్ని బిఎంసియులలో పాలసేకరణ 100 శాతం జరగాలని తెలిపారు. ప్రస్తుతం రోజుకు మూడు లక్షల లీటర్లకు గాను 2,39,171 లీటర్ల పాలసేకరణ జరుగుతున్నదని తెలిపారు. దీనిని డెయిరీ ఏపిఎంలు, జనరల్ ఏపిఎంలు, సిసిలు కలిసి గ్రామాల్లో పాలసేరకణ యాక్షన్ ప్లాన్ వేసుకుని పాలు సేకరణ పెంచాలని ఆదేశించారు. అలాగే వేసవి కాలం కనుక కరెంటు కోతలు ఉండే అవకాశం ఉందని, ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండి బిఎంసియులలో ఏదైనా సమస్య వచ్చిన వెంటనే స్పందించి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఓ, ఏపిఎం, శ్రీజ ఆఫీసు నుంచి తిమ్మప్ప, ప్రొక్యూర్మెంట్ హెడ్, టెక్నికల్ పర్సన్ నాగరాజు, డిఆర్‌డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కలెక్టర్, డిఆర్ఓ ఆదేశాల మేరకు గురువారం ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ గాంధీరెడ్డి చవటపల్లి సచివాలయాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా బాల్య వివాహాలు, బాలింతల్లో రక్తహీనత, దిశ మొబైల్ యాప్, గుడ్ అండ్ బ్యాడ్ టచ్‌పై యుక్తవయసు బాలికలను అవగాహన కల్పించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కౌమారదశ బాలికలకు గ్రూపులు వారిగా రక్త పరీక్షలు నిర్వహించాలని ఏఎన్ఎంలు, మహిళా పోలీసులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

చవటపల్లి సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న గాంధీరెడ్డి

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదినాన్ని జీడినెల్లు టిడిపి ఇన్చార్జ్ భీమినేని చిట్టిబాబు నాయుడు, పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. రాష్ట్ర మైనార్టీ మీడియా కోఆర్డినేటర్ ఎస్.పర్వేజ్, జిల్లా మాజీ పశు గణాభివద్ధి సంస్థ చైర్మన్ తిరుమలనాథ్, జిడి నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షులు రవియాదవ్ పాల్గొన్నారు.



నగరిలో..

సోమల: మండలంలో వల్లిగట్ల, కొల్లావూరు, అన్నెమ్మగారిపల్లి, టిఎం గొల్లపల్లి, పెద్దఉప్పరపల్లి ప్రాంతాలలో చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు.

శాంతిపురం: మండలంలోని అన్ని పంచాయతీలలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను వైభవంగా చేసుకున్నారు. మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి నివాళు లర్పించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు, 73 కేజీల కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

బంగారుపాళ్యం: రాష్ట్ర అభివద్ధి చంద్రబాబు సాధ్యమని టిడిపి మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సర్పంచులు కోక ప్రకాష్ నాయుడు, ఉషశ్రీ, కుప్పాల మురళి, ద్రాక్షాయిని, ఎంపీటీసీ గోమతి, మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

పుంగనూరు: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో గురువారం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టి అన్నదానం చేశారు. ప్రకాష్, శ్రీకాంత్, మోహన్‌రెడ్డి, నాగరాజు, పెద్ద మోహన్‌నాయుడు, గాజులు రమణ, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని పాతూరునత్తం గ్రామంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు కిషోర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యంశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు.

ఎస్ఆర్‌పురం: మండల కేంద్రంమైన ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు 73వ జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బ్రెడ్లు పండ్లలను పంచిపెట్టారు. గ్యాస్ రవి, రాజశేఖర్ నాయుడు, పొన్నె దామోదరం బాలాజీ నాయుడు, కొత్తపల్లి శంకర్, మాధవ నాయుడు పాల్గొన్నారు.

రామకుప్పం: టిడిపి జాతీయ అధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ శాసనసభ్యుడు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ అధ్యక్షుడు అంజనేయరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

నగిరి: నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ బస్టాండ్ సర్కిల్ వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రమేష్ బాబు, ఖాదర్ భాయ్, జ్యోతి నాయుడు, గుణశేఖర్, వికేఎస్ వాసు, రొక్కం బాలాజీ, శివకుమార్, బాలాజీ, పురుషోత్తం, నారాయణస్వామి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళీ ఆధ్వర్యంలో నిర్వంచారు. వారి వెంట రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగయ్య, కోదండ రెడ్డి, దామోదర రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను మండలంలోని పలువురు టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కష్ణనాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, పెనుమూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్‌ప్రధాన కార్యదర్శి దేవసుందరం, గ్యాస్ రవికుమార్ పాల్గొన్నారు.

పలమనేరు: మండల కేంద్రాలతోపాటు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఆర్‌బిసి కుట్టి, సుబ్రమణ్యం గౌడ్, ఖాజాపీర్, మదన్మోహన్, మాబాషా, అమరనాథరెడ్డి, మురళి, లోకేష్, అస్లాం, శ్రీనివాసులు, ప్రమీలమ్మ, పర్వీన్ పాల్గొన్నారు.

గుడిపల్లి: మండలంలో గురువారం చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్, కేసి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి అపూర్వ స్పందన లభించింది. సుమారు 780 మంది ఈ ఉచిత శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. రూ.14,5000వేలు విలువజేసే మందులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

గుడిపల్లిలో..

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - రామకుప్పం : జాతీయ ఉపాధి హామీ పథకంలో రామకుప్పం మండలంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీలు పిడి గంగాభవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం స్థానిక శ్రీశక్తి భవనం ఆవరణలో ప్రజాప్రతినిధులతో 2021 -2022 ఆర్థిక సంవత్సరంకు గాను చేపట్టిన పనుల వివరాలను వెల్లడించారు. 1082 పనులకు గాను కూలీల రూపంలో 11 95.38 లక్షల రూపాయలు ఖర్చు అయిందన్నారు. మెటీరియల్ రూపంలో 502.51 లక్షల రూపాయలు మొత్తం 1700 వందల కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గాను 1220 పనులకు గాను కూలీల రూపంలో 692.11 లక్షల రూపాయలు, మెటీరియల్ రూపంలో 442.8 లక్షల రూపాయలు మొత్తం 1144.3 కోట్ల రూపాయలు ఖర్చు అయిందన్నారు. ఇటీవల జరిగిన మండలంలోని 23 గ్రామపంచాయతీ గ్రామాల్లో సామాజిక తనిఖీ చిన్నచిన్న అవకతవకలతో 12లక్షల 21 వేల రూపాయలు దుర్వినియోగం అయినట్లు సామాజిక తనిఖీ ద్వారా పిడి గంగాభవాని గుర్తించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్‌రెడ్డి, ఎంపీడీఓ రాధాకృష్ణ, వైఎస్సీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, ఎస్‌ఆర్‌పి నాగార్జున, ఏపీఓ అనిల్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో

మండలం మొదటి స్థానం సాధించాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: జిల్లాలో పెద్దపంజాణి మండలాన్ని ప్రగతిపథంలో ఉంచే విధంగా నాయకులు, సిబ్బంది సహకారంతో అన్ని చర్యలు చేపడుతున్నామని ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. గురువారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో ప్రభుత్వపథకాలు అందుకుంటున్న లబ్దిదారుల వివరాలు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉదయం 5 గంటల నుంచి పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ సహాయకులు, మహిళా సంరక్షణ, వాలంటీర్ల సహకారంతో ఇంటింటికీ తిరిగి సంక్షేమ కార్యక్రమాల అమలు, నమోదు ప్రక్రియ చేపట్టి లబ్ధిదారులకు రసీదు ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటిసారిగా మండలంలో ఉన్న అన్ని గ్రామసచివాలయాల్లో లబ్ధిదారుల వివరాలు నమోదు ప్రక్రియ ముమ్మరంగా చేపడుతున్నామని అన్నారు. నవరత్నాలు అమలులో భాగంగా చేయూత 250, అమ్మఒడి 5100, వైఎస్సార్ చేయూత 2850, వాహనమిత్ర 125, కాపునేస్తం 175 జగనన్న విద్యాదీవెన 1250 ఈబీసీ నేస్తం 640మంది లబ్దిదారులను ఆన్లైన్‌లో నమోదు చేశారని తెలిపారు. ప్రజలకితో ముందస్తు సమాచారం లబ్దిదారులకు ఇవ్వడం వలన ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఒక్కరోజులో ఈ ప్రగతి సాధించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో సుమారు 100మంది సిబ్బంది పాల్గొన్నారని, పలమనేరు డివిజనల్ అభివృద్ధి అధికారిని కె.ఉమావాణి, వైఎస్సీపీ రాష్ట్ర ఆర్టిఐ సెల్ అధ్యక్షులు ఆంజప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి, తుర్లపల్లి సర్పంచ్ మురళి, విస్తరణ అధికారి పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు సరోజమ్మ, ఉదయ్, మహిళా సంరక్షణ కార్యదర్శులు ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామంలో పచ్చికాపల్లం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ కత్రిమ గర్భధారణ, లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈకార్యక్రమానికి మాజీ జడ్పిటిసి సభ్యులు బండి గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ డిడిఓ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా తిరుపతి పశుగ్రామాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, పుత్తూరు డివిజన్ ఉపాసంచారకులు డాక్టర్ గోవిందయ్య, వెదురుకుప్పం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచారకులు డాక్టర్ ఉమామహేశ్వరీ వ్యవహరించారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ లేగదూడల పెంపకంలో రైతులు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, దూడల జాతి లక్షణాలు నాటు ఆవుల పేయి దూడల ఆవశ్యకతను తెలియజేశారు. ఈ ప్రదర్శనకు 70 లేగ దూడలను రైతులు తీసుకుని రాగా మొదటి బహుమతి పట్టుబాల సంజీవరెడ్డి, రెండో బహుమతిదేవి, మూడో బహుమతి నరసింహులు ఇచ్చారు. కార్యక్రమంలో తిరుమలయ్యపల్లి వైద్యాఅధికారి నాగేంద్రరెడ్డి, సిబ్బంది శ్రీవిద్య, నందిని, విజయలక్ష్మి, మధు, వెంకటముని పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు తీర్చడం ప్రాథమిక బాధ్యత

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- శాంతిపురం: శాంతిపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కే.వసుంధర కోదండరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) సమావేశాలకు హాజరై ప్రజాసమస్యలపై ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై స్పందిస్తూ అధికారులకు ప్రజల సమస్యల పట్ల ఇప్పటికప్పుడు పనులను పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా జగనన్న గహాలకు సంబంధించి చాలా వరకు ఇంటి పట్టాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని ప్రతినిధులు జడ్పీ చైర్మన్‌కు తెలియజేశారు. ఈవిషయంపై స్పందిస్తూ పొజిషన్ సర్టిఫికేట్ అప్లై చేసిన 24 గంటల్లో ఇచ్చి తీరాలని జడ్పీ చైర్మన్ తహశీల్దార్‌కు తెలిపారు. సొంత జాగా కలిగిన వారు కూడా నూతన గహాలను కట్టుకోవడానికి అర్జీ చేసుకోవచ్చని, దానికి సంబంధించిన పత్రాలను ప్రజలకు త్వరగా చూడాలని తెలిపారు. ఇందులో ఇంతకు మునుపు జరిగిన సమావేశంలో లేవనెత్తిన సమస్యలు ఇంక కూడా కొన్ని పరిష్కారానికి నోచుకోలేదని మండల ప్రజాప్రతినిధులు ఎంపీపీ దష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఎవరైనా పిఎంకిసాన్, రైతు భరోసా నమోదు చేసుకోలేనటువంటివారు వారి పరిధిలోని ఆర్‌బికేలలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ ముందస్తుగా ఆర్‌బికేలలో నమోదు చేసుకోవాలని చెప్పారు. జడ్పిటిసి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ నిసార్, ఎంపీడీవో హేమమాలిని, తహశీల్దార్ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు తగ్గించవచ్చు

ప్రమాదం జరిగితే 101కి ఫోన్ చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశలు ఉన్నాయి. ప్రజలు వేసవి కాలంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అగ్నిప్రమాదం జరిగిందని గుర్తించిన వెంటనే 101 ఫోన్ నెంబర్‌ను సంప్రదిస్తే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూసుకోవడం ఉత్తమం. ఇందు కోసం అగ్నిమాపకశాఖ సూచిస్తున్న కొన్ని నియమాలను పాటించడం ద్వారా అగ్ని ప్రమాదాలను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా వేసవికాలంలో అడవుల సమీపంలో నిప్పుపెట్టడం, పశుగ్రాసం కోసం కొండలు, గుట్టలకు నిప్పుపెట్టడం వంటి మానుకోవాలి.

వంటగ్యాస్ వద్దకు చిన్న పిల్లలన్ని వెళ్లనివ్వకూడదు. ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ పరికరాలను వినియోగించాలి. నాసిరకం విద్యుత్ తీగలను వాడకం వలన ఓవర్‌లోడ్ కారణంగా షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఇటీవల కాలంలో అత్యధిక అగ్ని ప్రమాదాలు షార్ట్‌సర్క్యూట్ కారణంగా చోటు చేసుకుంటున్నవే. ముఖ్యంగా ఆసుపత్రులు, సినిమా థియేటర్లు, షాపింగ్ మాల్స్, బట్టల దుకాణాలు, హోటల్స్, విద్యాసంస్థల్లో అగ్నిమాపకశాఖ ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. పొరపాటున అగ్నిప్రమాదం సంభవిస్తే ప్రజలు భయటపడేలా ముఖద్వారాలు ఏర్పాటు చేయాలి.

అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు రోజైన గురువారం యాదమరి మండలం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎదుట సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కరుణాకర్ నేతృత్వంలో ఫైర్ సిబ్బంది ఫైర్ ఫైటింగ్ పరికరాల వాడకం, బ్రీతింగ్ ఆపరేట్ సెట్ (బిఎసెట్) వాడకం, ఆయిల్ అగ్ని ప్రమాదాలపై ఇండియన్ అయిల్ కార్పొరేషన్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన..

అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాతీయ విపత్తు అగ్నిమాపకశాఖ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించింది. ఈ మేరకు జిల్లాలోని ప్రతి అగ్నిమాపక స్టేషన్ సిబ్బంది ప్రమాదాలభారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ప్రమాదం సంభవించినప్పుడు ఎలా భయటపడోలా డెమో ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలను తెలియజేసేలా అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు.

ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల నివారణ..

ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో విశాలమైన గధుల్లో రోగులకు ఉంచాలి. అలాగే ప్రమాదం సంభవంచినప్పుడు రోగులకు భయటకు పంపేందుకు రెండు లేదా మూడు ముఖద్వారాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇసుక బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ సరఫరా అయ్యే స్టేషన్ల వద్ద పరిశుభ్రంగా ఉంచాలి. కెపాసిటికి తగ్గటు విద్యుత్‌ను వినియోగించాలి. అధికలోడ్ సమయాల్లో షార్ట్‌సర్క్యూట్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రోగులను సురక్షిత ప్రదేశానికి తరలించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి, ఏసి, ఇతర విద్యుత్ ఉపకరణాలలో ఎటువంటి లోపాలు తతెత్తకుండా క్రమం తప్పకుండా పరీక్షిస్తుండాలి. ఆసుపత్రిలోని అగ్నిమాపక పరికరాలను సరిచూసుకోవడానికి, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రతి అంతస్థులో ఫైర్‌వార్డెన్‌ను నియమించుకోవాలి. ఆసుపత్రిలోని బేస్‌మెంట్‌లతో మందుల దుకాణం నిషేధం, అలాగే ఇతర మండే పదార్థలను నిల్వచేయరాదు. వంటగది, క్యాంటీన్ ఆసుపత్రి భవనంలో కాకుండా వేరే భవనంలో ఏర్పాటు చేసుకోవాలి. ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు ఇతర సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో రోగులను సురక్షితంగా ఎలా తరలించాలో శిక్షణ ఇవ్వాలి.

హోటల్స్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హోటల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, అగ్ని మాపక పరికాలను అన్ని వేళలా పనిచేసేలా ఉంచాలి, అగ్నిమాపక ప్లాన్ తెలిపే సూచనలుండాలి. ఎయిర్ కండిషనింగ్ ద్వారా మంటలు వ్యాప్తిచెందకుండా డ్యాంపర్స్‌ను ఏర్పాటు చేయాలి. విద్యుత్ ఉపకరణాలు క్రమం తప్పకుండా చెక్‌చేసుకోవాలి, హోటల్‌లో బసచేసిన వ్యక్తి ప్రమాద సమయంలో ఎలా బయటకి రావాలో దగ్గరలోని సురక్షిత మార్గాలను తెలియజేయాలి. శిక్షణ పొందిన అగ్నిమాపక సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచుకోవాలి. వంటిగదిలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ

సహాయ జిల్లా అగ్నిమాపకాధికారి కరుణాకర్

ఇటీవల చోటు చేసుకుంటున అగ్నిప్రమాదాలు విద్యుత్ షార్టుసర్క్యూట్ వల్ల జరుగుతున్నాయి. ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించాలి. అలాగే అధికలోడ్ వల్ల చోటు చేసుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అడువులు, గుట్టలు, కొండలకు నిప్పుపెట్టడం మానుకోవాలి. ఉమ్మడి జిల్లాలో 16 అగ్నిమాపక కేంద్రాలు సేవలు ఉంటే... ప్రస్తుతం తిరుపతి జిల్లాలో 11, చిత్తూరు జిల్లాలో 5 ఫైర్‌స్టేషన్లు 24 గంటలు సేవలు అందిస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 6 అగ్ని ప్రమాదాల సమాయాల్లో నీరు తీసుకుపోయే వాహనాలు 1 రెస్క్యూవాహనం, 1 జీపు అందుబాటులో ఉంది. 95 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఈనెల 14వ తేది నుండి 20వ తేది వరకు ప్రజలకు అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో కరపత్రాలు, డెమో ద్వారా అవగాహన కల్పించడం జరుగుతోంది. ఎక్కడైనా ఎలాంటి సందర్భంలోనైనా అగ్నిప్రమాదం సంభవించిన్నట్లైతే 101 నెంబర్‌కు సమాచారం అందించాలి.

అగ్ని ప్రమాదాలపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎదుట మాక్‌డ్రిల్ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

సంక్షేమానికి జగన్.. సంక్షోభానికి చంద్రబాబు: మంత్రి ఆర్కేరోజా

ప్రజాశక్తి- నగరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సంక్షేమ పాలనతో ఆనందంగా ఉంటే, చంద్రబాబు పాలనలో సంక్షోభంతో ప్రజలు అల్లాడిపోతున్నారని మంత్రి ఆర్కే రోజా అన్నారు. గురువారం ఆమె మునిసిపల్ పరిధి సత్రవాడ దళితవాడ, టీఆర్ కండ్రిగ, బుగ్గకండ్రిగ ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంతాల్లో మంత్రికి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతి గడపలోనూ ప్రజలకు పలకరించిన మంత్రి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరిస్తూ వారికి ఉన్న సమస్యలను ఆరాతీశారు. అధికారుల ద్వారా సమస్యకు పరిష్కార మార్గం చూపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బాలన్, కౌన్సిలర్ గాయత్రి, కన్వీనర్ సుభాషిణి, దేశమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు వేణుబాబు, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, శశికుమార్, రామకష్ణ, రమేష్, దినకర్ పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాల ప్రదాత జగన్మోహన్‌రెడ్డి: ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

బంగారుపాళ్యం: సంక్షేమ ఫలాల ప్రధాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. గురువారం మండలంలోని చీకురుపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడు అభివద్ధి చెందాలన్న ధ్యేయంతో పలు సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి కుటుంబం వైఎస్సార్‌సిపి

బంగారుపాళ్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ప్రభుత్వం నుంచి లబ్ధి పొందారని అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీ శిరీష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, సర్పంచులు కె.బాలాజీ, భారతీ బాలాజీ, ఎంపిటిసిలు ఇందుశేఖర్ రెడ్డి, మహేంద్ర, తహీల్దార్ బెన్‌రాజ్, ఎంఈఓ నాగేశ్వరరావు, ఏఓ పద్మజ, ఏపిఎం కిరణ్, ఏఈలు గురువారెడ్డి, కిషోర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నువ్వే మా నమ్మకం

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో డిసిసిబి ఛైర్‌పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి కుమారులు శైలేష్ చక్రవర్తి, రెడ్డివీనస్ మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మా నమ్మకం.. నువ్వే జగనన్న కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

సచివాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: మండలంలో రెండు సచివాలయాలను ఎంపీడీవో శ్రీదేవి తనిఖీ చేశారు. గురువారం పెద్దకాల్వ, గంగాధర నెల్లూరు సచివాలయాల్లో పలు రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం వేసవి తీవ్రత కారణంగా తాగునీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే తనకు సమాచారం అందించాలని ఆదేశించారు. కార్యాలయాల్లో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు అర్హులు జాబితా, అనర్హులు జాబితా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పెద్దకాల్వ సర్పంచ్ ఏకాంబరం, ఈవోపీఆర్డి శివయ్య, కార్యదర్శులు అంజాద్ బాష, రాజా పాల్గొన్నారు.

సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీదేవి

నేరాలు - ఘోరాలు

అదుపు తప్పి స్కార్పియో బోల్తా

బాలుడు మృతి, 10 మందికి గాయాలు

బోల్తా పడిన వాహనం
ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

ప్రజాశక్తి- నగరి : మండలంలోని గుండ్రాజుకుప్పం మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడు మతిచెందగా, 10 మంది గాయాలపాలైన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు కష్ణగిరికి చెందిన శంకరమ్మ, బత్తెమ్మ, ఇంద్ర, యువరాణి, గంగమ్మ, అమరావతి, నాగప్ప, రాము, శ్రీనివాసన్ వీర్లతో పాటు నలుగురు చిన్నారులు డ్రైవరు ముత్తురాజును తీసుకొని స్కార్పియో వాహనంలో బుధవారం తిరుమలకు వెళ్లారు. శ్రీవారి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా నగరి మండలం గుండ్రాజుకుప్పం మలుపు వద్ద రోడ్డుపై ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి వాహనం అదుపుతప్పడంతో రోడ్డు పక్కన బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కష్ణగిరి జిల్లా తీర్థం గ్రామానికి చెందిన అంకిత్ (5) అనే బాలుడు సంఘటనా స్థలంలోనే మతిచెందగా పదిమందికి గాయాలయ్యాయి. పోలీసులు బాలుని మతదేహాన్ని మార్చురీకి తరలించి గాయాలపాలైన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఉన్నత వైద్యసేవల నిమిత్తం తిరుపతి రూయాకు తరలించారు. ఈ సంఘటపై కేసు నమోదు చేశారు.

అగ్నిమాపక పరికరాల ప్రదర్శన

ప్రజాశక్తి- నగరి: అగ్నిమాపక వారోత్సవాలలో చివరిరోజైన గురువారం ఫైర్ ఆఫీసర్ మస్తాన్ అగ్నిమాపక కేంద్రంలో అందుబాటులో ఉన్న పరికరాలను ప్రదర్శనగా ఉంచారు. వాటి పనితీరును ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంచుతూ అగ్ని ప్రమాదాలు జరిగిన్నప్పుడు ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవలెనో ప్రజలకు వివరించారు. ప్రతాప్, డీసీ.రాజు, ప్రవీణ్ కుమార్, విజయ్, మల్లికార్జున, ప్రకాష్, కోటేశ్వర రావు, మధు, జాకీర్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని తెలుగుదేశం నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందించారు. గురువారం ముస్లిం పెద్దల సమక్షంలో ఈ తోఫాను నిరుపేద ముస్లిం సోదరులకు అందించడం జరిగింది. ముస్లిం సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, పార్టీ అధ్యక్షులు టిఎం.బాబు నాయుడు, దళిత నాయకుడు కన్నన్, క్లస్టర్ ఇన్చార్జులు మునిరాజు, హేమాంబార్ గౌడు, యూనిట్ ఇంచార్జ్ సుబ్రమణి, న్యాయ విభాగ ఉపాధ్యక్షుడు వాసు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రొంపిచెర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఇబ్రహీంఖాన్ చేతుల మీదుగా గురువారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక బస్టాండ్ ఆవరణంలో అందరికీ అందుబాటులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. రొంపిచెర్ల గ్రామ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈవో నాగరాజ, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

విద్యాసామగ్రి వితరణ

ప్రజాశక్తి- పాలసముద్రం: మండలంలోని ఆముదాల పంచాయతీ కావేరి రాజపురం ప్రాథమిక పాఠశాలలో 15సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించిన సురేంద్రరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా తనియుడు ఢిల్లీబాబు రూ.25వేలు విలువ జేసే విద్యాసామాగ్రిని విద్యార్థులకు అందించారు. అలాగే అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్లు, స్పోర్ట్స్ వస్తువులు, కుర్చీలు, ప్లేట్ గ్లాసులు, అందించారు. ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, వాసు నాయుడు, భక్తవత్సల నాయుడు పాల్గొన్నారు.

జమాలగుట్టలో నూతన బోరు మోటారు

ప్రజాశక్తి -సోమల: మండలంలోని వల్లిగట్ల పంచాయతీ జమాలగుట్ట హరిజనవాడ గ్రామంలో బోరు మోటారు మరమ్మతుకు గురికావడంతో స్పందించిన సర్పంచ్ సౌజన్య నూతన బోరు మోటారును గురువారం బిగించారు. అనంతరం గ్రామస్తులకు తాగునీటి సరఫరాను పునరుద్ధరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని సచివాలయం ఆవరణలో వైఎస్సార్ కంటి వెలుగు వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా 60 ఏళ్లు దాటిన వృద్ధులకు, కంటి చూపుతో బాధపడుతున్న 84 మందికి డాక్టర్ సురేంద్రర్ రెడ్డి కంటి వైద్యపరీక్షలు జరిపి 38 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే ముగ్గరిని కంటి ఆపరేషన్ కోసం రెఫర్ చేశారు. మిగిలిన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ భానురాధ, ఎర్రంరెడ్డి, అరబ్‌జాన్, లక్ష్మీ ఆశాలు పాల్గొన్నారు.

తాగునీరు అందించండి సారూ..!

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని కంభంపల్లి పంచాయతీ పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలో తాగునీటి ఇబ్బంది ఎక్కువగా ఉందని, తమ సమస్యను పరిష్కరించాలని గ్రామంలోని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ స్థానిక అధికారుల అండదండతో కొందరు తాగునీటిని వ్యవసాయంకు మళ్లిస్తున్నారని దీంతో గ్రామంలో అవసరాలకు, తాగునీటి సమస్యగా మారిందని తెలిపారు. తమ సమస్యపై జిల్లా కలెక్టర్ స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు కోరుతున్నారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.82 of 2022
Arb. No.50 of 2012
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor,
rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash .....Decree Holder
And:
1. M. Durgadevi
2. M.V. Rathna. . . . Judgment Debtors
NOTICE TO J.Dr No. 2
To
M. V. Rathnam, S/o Venkatarathnam, Hindu, aged about 58 years, residing at H. No.10-772, Seshapeeran Street, Chittoor - 517001.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 24-04-2023 .at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date:24-04-2023
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.Kishore Kumar, B.Com., LL.B.,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.81 of 2022
Arb. No.115 of 2018
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor,rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakash ....Decree Holder
And:
1. P. Prakash
2. P.D. Kiran . . . Judgment Debtors
NOTICE TO J.Dr No.1
To
P. Prakash,
S/o. Dharmaiah, Hindu, aged about 33 years, D. No.8-12, Jettipalle Village, Muthirevula Post, PuthalapattuMandal, Chittoor District– 517127.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **24-04-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date:24-04-2023
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.KishoreKumar, B.Com., LL.B,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.96 of 2022 , Arb. No.1002 of 2015
Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Palamaner, rep., by its S.P.A. Holder cum Authorised Signatory KhajaMasthanShaik .... Decree Holder
And:
1. A.K. Aruna
2.G.Subramanyam ....Judgement Debtors
NOTICE TO J.Dr No.2
To. G. Subramanyam, S/o. Munivenkatappa, Hindu, aged about 46 years, residing at D.No.4-55/ Mandipetakotur Village, PalamanerMandal, Chittoor District - 517408.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/ decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **23-06-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: 23-06--2023
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.Kishore Kumar, B.Com.,LL.B.
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.95 of 2022 , Arb. No.776 of 2015
Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Palamaner, rep.,by its S.P.A. Holder cum Authorised Signatory Khaja Masthan Shaik . . . Decree Holder
And:
1. A. SomasekharAchari
2. K. Rajendra ....Judgment Debtors
NOTICE TO J.Dr No.1 &2
To
1. A. SomasekharAchari, S/o. NarayanaAchari, Hindu, aged about 39 years, residing at D. No.6-248/2, Gudiyatham Road, Palamaner Town & Mandal, Chittoor District - 517408.
2. K. Rajendra, S/o. Munaswamy, Hindu, aged about 40 years, residing at D. No.15-105/2, Kamsala Street, New Pet,Palamaner Town and Mandal, Chittoor District - 517408.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **22-06-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date:22-06-2023
Time: 10:30AM.
(By Order of the Court)
K.C.KishoreKumar, B.Com., LL.B,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No.62of 2022
T.R. Arb. No.975 of 2015
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakash ....Decree Holder
And:
1. M.Chengalrayulu
2. D. Mohan ....Judgment Debtors
NOTICE TO J.Dr No.1
To
M.Chengalrayulu, S/o Siddaiah, Hindu aged about 59 years, residing at, D.No.15-2810/1, Bharath Nagar, Greamspet, Chittoor, Chittoor District.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/ decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **24-04-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date:**24-04-2023**
Time: 10:30AM.
(By Order of the Court)
M.PAPAIAH,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No.72of 2022
T.R. Arb. No.498of 2019
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakash . . .Decree Holder
And:
1. T. Bhaskar
2. M. Ismail Khan . . . Judgment Debtors
NOTICE TO J.Dr No.2
To
M. Ismail Khan
S/o Mahaboob, Muslim, aged about 54 years, residing at D.No:4-117, Lenin Nagar, Mangasamudram Rural, Chittoor.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **24-04-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: 24-04-2023
Time: 10:30AM.
(By Order of the Court)
M.PAPAIAH,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No.15 of 2022
T.R. Arb. No.150of 2020
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakas . . .Decree Holder
And:
1. A.Shukurulla
2. K.Ayub Khan ...... Judgment Debtors
NOTICE TO J.Dr No.1 &2
To, 1. A.Shukurulla, S/o Abdul Sattar, Muslim,aged about 54 years, residing at D.No.14-598/A,MGR Street, New Kattukalva Street, Chittoor.517001.
2. K.Ayub Khan, S/o K.S.Azeez Khan, Muslim, aged about 54 years, residing at D.No.27-1134,Telephone Colony, Chittoor.517001.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/ decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **24-04-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: 24-04-2023
Time: 10:30AM.
(By Order of the Court)
M.PAPAIAH,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No.20of 2022
T.R. Arb. No.41of 2017
Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatory and G.P.A. Holder B. Prakash . . .Decree Holder
And:
1. A. Dinesh
2. S. Kareemulla . . . Judgment Debtors
NOTICE TO J.Dr No.1
To
A. Dinesh, S/o Arjunan, Hindu, aged about 30 years, residing at D.No: 15-317, Chamanchipuram, Greamspet, Chittoor.
Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/ decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on **23-06-2023 .at 10.30 a.m**. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte
Hearing Date: 23-06-2023
Time: 10:30AM.
(By Order of the Court)
M.PAPAIAH,
Advocate for Petitioner/DHR